
సురేష్ మూవీస్ సమర్పించు

సిపాయి చిన్నయ్య

నిర్మాత: డి. రామానాయుడు



దర్శకత్వం జి. వి. ఆర్. శేషగిరిరావు, సంగీతం యం. విశ్వనాధం. నవయుగ

కథాసంగ్రహం

జమీందారు దత్తపుత్రుడు భాస్కర్, దేశం పిలుపు విని, దేశరక్షణ కోసం యుద్ధంలో చేరాడు. కేప్టెన్ అయ్యాడు ఒకనాడు భీకర సంగ్రామం జరుగుతూండగా. కేప్టెన్ భాస్కర్ ఉన్న ఓడని శత్రు విమానాలు బాంబులు వేసి నాశనం చేశాయి. కటిక చీకటిలో, నడిసముద్రంలో, చావు బ్రతుకుల అంచులమీద గాయాలతో విలవిలాడి పోతున్నాడు కేప్టెన్ భాస్కర్. ఇంతలో ఒక వ్యక్తి సురక్షితంగా కేప్టెన్ భాస్కర్‌ని ఒడ్డుకు చేర్చాడు. ఆ ప్రాణదాత మరెవరో కాదు. తనకింద పనిచేస్తున్న సిపాయి చిన్నయ్య. ఇద్దరిదీ ఒకే ఊరు. ఇదరికీ ఒకే ప్రాణం. అంతేకాదు, ఇదరిదీ ఒకేపోలిక. తనని రక్షించిన చిన్నయ్యని అందంలో గౌరవించాడు. తనస్వంతసోదరుడు లాంటివాడని ఆదరించాడు కేప్టెన్ భాస్కర్.

యుద్ధం ముగిసింది. ఇద్దరూ గ్రామానికి తిరిగొచ్చారు. సిపాయి చిన్నయ్యని అతని భార్య కన్నమ్మ, ఇతర పల్లె ప్రజలూ అంతులేని ప్రేమతో ఆహ్వానించారు. కన్నమ్మ మీద కన్నువేసిన గంగన్న మాత్రం చిన్నయ్య బ్రతికి వచ్చినందుకు కళ్ళల్లో నిప్పులు పోసుకున్నాడు.

కేప్టెన్ భాస్కర్ క్షేమంగా తిరిగి వచ్చినందుకు అతని కన్నతల్లి, పిన్ని కొడుకైన శేఖర్, ఆ జమీందారీ మేనేజరైన చొక్కారావు, గ్రామంలో ప్రజలూ నిండు హృదయాలతో స్వాగతం పలికారు. చనిపోయిన ఆ జమీందారు తమ్ముడు కోదండంకి మాత్రం యితని రాక కంటకమే అయింది.

కేప్టెన్ భాస్కర్ చనిపోతే ఆ జమీందారీ అంతా తనే కైవశం చేసుకోవచ్చని అతని దురాశ. కేప్టెన్ భాస్కర్‌ను ప్రేమించిన కోదండం మేనగోడలు శోభ, ఎంతో సంతోషంతో రెక్కలు కట్టుకుని భాస్కర్ ముందు వాలుతుంది. ప్రేమపక్షుల్లా మురిసిపోతూ మురిపిస్తున్న ఆ జంటకి త్వరలోనే కళ్యాణం చెయ్యాలని నిశ్చయించుకుంటుంది భాస్కర్ తల్లి సుభద్రమ్మ. కాని విధి నిర్ణయం వేరయింది.

జమీందారీ పాలనలో పల్లెవాళ్ళ దగ్గర నుంచి అప్పు వసూలు చేయ డానికి నిరంకుశంగా వ్యవహరించిన శేఖర్ అన్యాయాన్ని ఖండించడానికి

చిన్నయ్య, ఆవేశంతో శేఖర్ని ఎదిరిస్తాడు. తన పుట్టినరోజు వేడుకల్లో నుంచి, కంగారుగా లేచి వచ్చిన భాస్కర్ కోపం పట్టలేక చిన్నయ్య చెంప మీద కొడతాడు. చిన్నయ్య చిన్నబుచ్చుకుని వెళ్ళిపోతాడు. భాస్కర్ తొందరపాటుకి సుభద్రమ్మ మందలిస్తుంది. పశ్చాత్తప్తుడైన భాస్కర్ సరాసరి పల్లెకు వెళ్ళి, చిన్నయ్యతో తిరిగి స్నేహం కలుపుకుని, సరదాగా సముద్రంమీద షికారుకు రమ్మంటాడు. ఫలహారపు సంచి ఇంట్లో ఇచ్చి రమ్మని ఇస్తూ అందులో పల్లెవాళ్ళు ఋణవిముక్తులవడానికి వీలుగా నాలుగువేలు డబ్బుకూడా రహస్యంగా ఉంచుతాడు. ఇదేదీ తెలియని చిన్నయ్య ఆ సంచీ తీసుకుని, తన ఇంటికి వస్తాడు. కన్నమ్మకు ఆ సంచీ అందించి, తను సముద్రంమీద షికారుకి కేప్టెన్ భాస్కర్‌తో వెళ్ళివస్తానని చెప్పి, చొక్కారావుతో సముద్రం ఒడ్డుకు వస్తాడు. కాని అక్కడ కేప్టెన్ కారు ఉందిగాని అతను మాత్రం కనపడలేదు. సముద్రంలోకి పడవ గుర్తులు కనపడాయి. తుఫానునికూడా లెక్కచెయ్యకుండా మరో పడవలో చిన్నయ్య సముద్రంలోకి జొరపడతాడు. కాని అతని జాడ కనపడదు. ఈ ఘోర వార్త విన్న సుభద్రమ్మకు గుండెపోటు వస్తుంది. ఆస్తి కాజెయ్యడానికి కోదండం రాబందులా రెక్కలు అదిలిస్తాడు. ఏం చెయ్యడానికీ తోచని శేఖర్ ప్రమాదంలోంచి దాటడానికి చిన్నయ్యని భాస్కర్‌గా తీసుకువస్తాడు. సముద్రం ఒడ్డున దొరికిన శవం చిన్నయ్యని నిర్ధారణచేసి కన్నమ్మకు పసుపు కుంకం తుడిచేస్తారు పల్లె ప్రజలు. కన్నువేసి, ఎదురు చూస్తున్న గంగన్న కన్నమ్మను మారు మనువు చేసుకోడానికి సిద్ధపడతాడు. ఇదంతా కళ్ళారా చూస్తున్న చిన్నయ్య, కేప్టెన్ భాస్కర్ స్థానంలో ఉండిపోయి, నరక యాతన అనుభవిస్తాడు. కేప్టెన్ తను కాదని నిజం చెబితే, సుభద్రమ్మ బ్రతకదు. జమీందారీ ఆస్తి దక్కదు. కేప్టెన్ భాస్కర్‌లా నిలిచిపోతే, తన ప్రాణ సమానమైన తన భార్య కన్నమ్మ కళ్ళెదురుగా సర్వనాశనం అయిపోతుంది. ఏది కర్తవ్యం?

సిపాయి చిన్నయ్య ఈ ప్రాణాంతకమైన సమస్యను ఎలా ఎదుర్కుంటాడు? కేప్టెన్ భాస్కర్ ఏమయ్యాడు? ఈ ప్రశ్నలకు నవరసభరితమైన సమాధానాలను మా వెండి తెరపై చూడండి!!

1 రచన
ఆరుద్ర

పాడినవారు ;
ఘంటసాల

నా జన్మ భూమి ఎంత అందమైన దేశము
నా యిల్లు అందులోన కమ్మని ప్రదేశము
నాసామిరంగా హోయ్ హోయ్
నాసామిరంగా
నడిచే దారిలో నవ్వే పువ్వులు - శాంతి
నాదాలతో ఎగిరే పిట్టలు
పచ్చని పంటలు - వెచ్చనీ జంటలు
చల్లని జీవితం-ఇదే నవభారతం ॥నా జన్మ॥
బతకా లందరూ దేశం కోసమే - దేశ
మంటేను మట్టి కాదోయ్ మనుష్యులే
స్వార్థమూ వంచనా లేనిదే పుణ్యము
త్యాగమూ రాగమూ మిళితమే ధన్యమూ ॥నా జన్మ॥

2 రచన ;
ఆరుద్ర

పాడినవారు :
ఘంటసాల, యల్. ఆర్. ఈశ్వరి

భాస్కర్ : అమ్మాయి ముద్దు తప్పా
ఔరౌర నీకు సిగ్గా
ఊరించె ముద్దులోనే
ఉంటుంది పూల తేనే

శోభ ; అబ్బాయి ముద్దు రైటే
కావాలీ చాటు మాటే
ముద్దేమొ ముచ్చటైనా
చూస్తారు ఎవ్వరైనా

భాస్కర్ : ఎవ్వరూ లేరులే - పిలిచినా రారులే
పెనిగినా అలిగినా - లాభమూ లేదులే

శోభ : దేవికా నిర్మలా బావనూ చూడవే
అంజలీ పద్మినీ – అల్లరే ఆపవే ॥అమ్మాయి ముద్దు॥

శోభ ; తేలింది నా మది అలా అలా
ఇలాగ అయితే ఎలా ఎలా

భాస్కర్ : వచ్చిందా మైకం బలే బలే
వలపుల నిషా ఇదే ఇదే

శోభ : ప్రేయసీ ప్రియులనూ మెచ్చునే లోకమూ
ఇద్దరూ ఇంపుగా కరుగుటే తన్మయం
॥అమ్మాయి ముద్దు॥

3

రచన : ఆత్రేయ

పాడినవారు : ఘంటసాల, పి. సుశీల

చిన్నయ్య : పడవా వచ్చిందే.... పిల్లా పిల్లా.... హాయ్
పడవా వచ్చిందే పిల్లా పండుగ వచ్చిందే

కన్నమ్మ : పండుగ వచ్చిందోయ్ మావా
పండూ వెన్నెల వచ్చిందోయ్

ఇద్దరూ : పండూ వెన్నెల పడుచుదనంతో పందెం వేసిందీ

కన్నమ్మ : నీలి సంద్రం పొంగి పొంగి
నింగిని రమ్మందీ.... ఈ.... హోయ్ ! !

చిన్నయ్య : నీలాకాశం వంగి వంగి
నీకో ముద్దందీ....

కన్నమ్మ : చిలిపి గాలీ గోల చేసిందీ

చిన్నయ్య : చిన్నదానికి సిగ్గూ కమ్మిందీ
బుగ్గా కందిందీ
పడవా వచ్చిందే పిల్లా

చిన్నయ్య : చిన్నతనంలో కట్టా మిక్కడ ఎన్నో పిచ్చుక గూళ్ళూ
పరువంలో అదే ఫలించె పిల్లా వెచ్చని కౌగిళ్ళూ
ఈ వెచ్చని కౌగిళ్ళూ....

కన్నమ్మ : అదృష్ట దేవత తెరిచెను కళ్లూ
అందరి కిద్దాం భాగాలు
ఈ కలిమి నిచ్చినా దేవుని కాళ్ళకు
రోజూ పెడదాం దండాలు

ఇద్దరూ : పచ్చగ ఉందామూ ముద్దూ ముచ్చట గుందామా

॥ పడవా ॥

4

రచన : దాశరథి

పాడినవారు : పి. సుశీల

తాజాగా ఉంది లేత రోజా అందుకోవాలీ
బలేగా ఉంది వింత రేయి మోజు తీరాలీ
అంతులేని ఆశతోటీ చెంత జేరాలీ
జంటలోనీ కొంటెతనమూ వెంట ఉండాలీ
చెక్కిలిమీదా చెక్కిలి చేర్చీ చుక్కలు చూడాలీ
కన్నులలోనీ వెన్నెలలన్నీ కానుకలివ్వాలీ ॥తాజాగా॥

రిగమ రిగమ రిగమ రిగమ....రీ....గ
పాప దాద గాగరిస్స గరీస
పదాస పదాస
కాలమంతా గడియలాగా గడిపివేయాలీ
అందమంతా ఒకరి కొకరూ విందు చేయాలీ
దాచినవన్నీ దోచేవేళ తొందర మానాలీ
యెన్నడు చూడని వన్నెలు చిన్నెలు నేడే చూడాలీ

॥ తాజాగా ॥

5

రచన : దేవులపల్లి కృష్ణశాస్త్రి

పాడినవారు : ఘంటసాల, పి. సుశీల

కన్నమ్మ : ఒహో....ఓ....ఓఁ :
ఆ నావ దాటి పోయిందీ
ఆ ఒడ్డే చేరి పోయిందీ

అట్లాగే మళ్ళీ పోయేనా
నన్నిడిచి వెళ్లిపోయేనా

చిన్నయ్య : ఓహో.... ఓం :
రానైనా రాలేనూ
నిదుర పోనైనా పోలేనూ
నిశిరాతిరియైనా
నీ పిలుపే – నా ప్రియా....
అదే పూల గాలీ
ఆనాటిదే జాబిలీ
ఏదీ ఎదుట మసలీ....
ఏదీ లేదు నా చెలీ
నా నావ పగిలేపోయిందీ
నా రేవు వేరై పోయిందీ
నా యిల్లు మారే పోయిందీ
నా కన్నె మాత్రం మిగిలిందీ
నా కన్నె నాలో మిగిలిందీ

కన్నమ్మ : ఓహో హో ఓం
నా కోసం పిలిచావో
అపుడెంత కలవరించావో
ఆ రూపే తోచేనూ
అదే గుండె కాల్చేనూ
ఇదే హోరు గాలి
ఇదే పొంగు కడలీ
ఇదే మసక జాబిలీ
ఏడీ లేడు.... ....

చిన్నయ్య : నా నావ పగిలే పోయిందీ
నా రేపు వేరై పోయిందీ

కన్నమ్మ ; అట్లాగే మళ్ళీ పోయేనా

నన్నిడిచి వెళ్లిపోయేనా
నన్నిడిచి వెళ్లిపోయేనా

6

రచన :
ఆరుద్ర

పాడినవారు :
యల్. ఆర్. ఈశ్వరి

ఒరె మావా
ఒరె మావా ఓవోయ్
ఒరె మావా ఏసుకోర సుక్కా
తెచ్చి పోసేను.... సక్కని.... సుక్క
ఏసుకో ఏసుకో సుక్క ఏసుకోరా
ఒరె మావా, ఆ మావా, అ మావా
అరె బావా నంజుకోరా ముక్క
అది నవిలేవు దాసిన సెక్క
నంజుకో.... నంజుకో.... నంజుకోరా ముక్క
॥ఒరె మావా ఏసు॥

ఈ రేత్తిరి సేయరా జలసా
హోయ్ ! ఎక్కాలి తగ్గని నిషా
ఏసే సుక్క కొరికే ముక్క
రెండు కలిత్తే వరెవ్వా
మేగాలలో ఊగాలిరా
తాగర మల్లీ మల్లీ
ఈ కైపులో మైమరపులో
యాదంచుకోరా పెళ్లి ॥ఒరే మావా ఏసు॥

అహా పోకిరి చూపులు నీవి
హై పొగరూ వగరూ నాది
వేడీ చలవా తీపి కారం
ఇద్దరిలోనా ఉన్నాయి

నీ కంటికిసోకై నదీ
నేనే నేనే కాదా
రంగేళినీ సింగారినీ
రంభా మేనక నవుతా ॥ఒరే మావా ఏసు॥

అహా పిల్లే కదరా కులాసా
అది కల్లుని మించిన నిషా
పిల్ల కల్లూ పెదిమలకొస్తే
అల్లీ బిల్లీ తమాషా
మందెందుకు మగరాయడా
అందం అగ్గిబరాటా
అందాలనూ తాగెయ్యరా
అప్పుడు సూడు మజాకా ॥ఒరే మావా ఏసు॥

7 రచన:
ఆరుద్ర

పాడినవారు :
పి. సుశీల

నా రాజు నవ్వులు కనుపించి
ఈ రేయీ నన్ను పిలిచేయీ
దూరాన నాకై నిలిచేయి
నే రాకపోతే చినబోతాయి
చీకటిలోపల వెలుగులు
మోడైన చెట్టు చిగురులు
ఎండిన నదిలో అలలు
నా పండిన బంగారు కలలు ॥నా రాజు॥

ఎదలో దాచగ లేనిది
ఎవరికి తెలుపరానిది
లోకులు వింటే కల కలా
నా కాలికి వేయని సంకెల ॥నా రాజు॥

తారాగణం:

పద్మశ్రీ నాగేశ్వరరావు	- జగ్గయ్య
నాగభూషణం	- సత్యనారాయణ
రాజబాబు	- మిక్కిలినేని
రామదాసు	- రావికొండలరావు
నల్లరామమూర్తి	- రాధాకృష్ణమూర్తి
కె. ఆర్. విజయ	- భారతి
పండరీబాయి	- ఋష్యేంద్రమణి
యల్. విజయలక్ష్మి	- విజయలలిత

సాంకేతిక నిపుణులు:

కథ	తొరయూర్ కె. మూర్తి
మాటలు	భమిడిపాటి రాధాకృష్ణ, ఆత్రేయ
పాటలు	ఆరుద్ర, ఆత్రేయ, దేవులపల్లి, దాశరథి
సంగీతం	ఎం. ఎస్. విశ్వనాథం
కలర్ ఫోటోగ్రఫీ & ట్రిక్స్	ఎస్. ఎస్. లాల్
ఫోటోగ్రఫీ	పి. భాస్కరరావు
ఎడిటింగ్	కె. ఎ. మార్తాండ్
కళ	రాజేంద్రకుమార్
సాంగ్స్ రీరికార్డింగ్	ఎ.ఆర్. స్వామినాథన్, విజయాగార్డెన్స్
సౌండ్	ఎం. పి. రామచంద్రన్
అసోసియేట్ ఎడిటర్	చిన్నబాబు
అసోసియేట్ డైరెక్టర్స్	కె. బాపయ్య, కె. ధర్మరాజు
స్టిల్సు	ఎం. సత్యం

స్టంట్సు	రాఘవులు & పార్టీ
దుస్తులు	ఎం. కృష్ణారావు
నృత్యములు	చిన్ని—సంపత్, కె. ఎస్. రెడ్డి.
సీనిక్ ఎఫెక్ట్సు	బి. జయరామరెడ్డి
మేకప్	పోతరాజు, చౌదరి, నరశింహులు, కోటేశ్వరరావు.
ప్లేబాక్	ఘంటసాల, పి. సుశీల, ఎల్. ఆర్. ఈశ్వరి.
ప్రోసెసింగ్	ఎస్. రంగనాథం, విజయా లేబరేటరీ.
కలర్ ప్రోసెసింగ్	జెమినీ, ఫిలిం సెంటర్.
ప్రొడక్షన్ కంట్రోలర్స్	బి. చెంచురామయ్య, ఎస్. బాబయ్య, ఎన్. వి. కృష్ణ, జనార్ధనరావు.
ఆఫీసు ఇన్‌చార్జ్	కె.ఆర్.సుబ్రమణ్యం, కోదండరామన్.
పబ్లిసిటీ	ఈశ్వర్
స్టూడియో	వాహినీ

స హా య కు లు

డైరెక్షన్	బి. సుబ్బారావు
ఎడిటింగ్	ఎన్. వి. కృష్ణారావు
కళ	దిలీప్‌సింగ్
కెమేరా	రామచంద్రయ్య, పద్మనాభం.
దుస్తులు	పుల్లారావు, నారాయణ, సుబ్రమణ్యం.

ని ర్మా త :	ద ర్శ కు డు :
డి. రామానాయుడు.	జి. వి. ఆర్. శేషగిరిరావు.


సురేష్ మూవీస్ సమర్పించు
సిపాయి చిన్నయ్య